
కొండమల్లేపల్లిలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొంటున్న బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు


మాడ్గులపల్లి : మండల కేంద్రంలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొంటున్న బీఆర్ఎస్ నాయకులు


హాలియాలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొంటున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

# అన్ని వర్గాలకు లబ్ధి చేకూరేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- బీఆర్ఎస్ నాయకుల సంబురాలు
- పటాకులు కాల్చి, స్వీట్ల పంపిణీ

హాలియా, అక్టోబర్ 15 : సీఎం కేసీఆర్ ఆదివారం ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరేలా ఉందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో పదేండ్లుగా పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్ రాబోయే ఐదేండ్లలో మరింత మెరుగైన పాలన, సంక్షేమం అందించేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో రూపొందించారు. దాంతో జిల్లా వ్యాప్తంగా ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకొన్నారు. పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. హాలియా మేయిన్ సెంటర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, ఎన్నమల్ల సత్యం, సురభి రాంబాబు, చేగొండి కృష్ణ, రాయనబోయిన రామలింగయ్య, ఎడవల్లి నాగరాజు, రావిళ్ల కృష్ణ, కోరెపాకు మారయ్య, ఇరిగి ప్రభాకర్, వీర్రాజు, అన్వర్, మొగలయ్య. సైదాచారి, మాతంగి కాశయ్య, పాల్గొన్నారు.

## జనరంజకంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

మిర్యాలగూడ : బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టో అన్ని వర్గాలకు ఆసరా ఇచ్చే విధంగా జనరంజకంగా ఉందని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మ్యానిఫెస్టో విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలోని సాగర్‌రోడ్డులో పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు చేయూత ఇవ్వాలనే ధ్యేయంతో మ్యానిఫెస్టోను రూపొందించిన సీఎం కేసీఆర్‌కు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. మిర్యాలగూడ ఎమ్మెల్యేగా నల్లమోతు భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు నల్లమోతు చైతన్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, సైదిరెడ్డి, గోవింద్‌రెడ్డి, బాసాని గిరి, మదార్‌బాబా, కోటేశ్వర్‌రావు, పునాటి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


త్రిపురారంలో సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు


నిడమనూరు : పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## దేవరకొండలో సంబురాలు

దేవరకొండ : స్థానిక బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకొన్నారు. పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గ ఇన్‌చార్జి బొడ్డుపల్లి కృష్ణ, కుంభం నరేశ్, పొట్ట ముధు, ఇలియాస్, హరికృష్ణ, నాగార్జున్, సీతారాం, వెంకటేశ్, జంగయ్య, పాల్గొన్నారు.

- దామరచర్ల : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పడిగెపాటి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బాల సత్యనారాయణ, వీరబాబు, కందుల నాగిరెడ్డి, రఫీ, బైరం గోపి, దత్తూనాయక్, నాగుల్ మీరా, కొండారపు నాగేశ్వర్‌రావు, లింగారెడ్డి, బాలగుర్వయ్య, కానసాని సోమయ్య పాల్గొన్నారు.
- మాడ్గులపల్లి : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్ అలీ, పీఏసీఎస్ చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్, సర్పంచులు అలుగుబెల్లి గోవింద్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గాదె సత్యనారాయణ, నాయకులు పుట్ట పద్మ, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, దర్శనం రాంబాబు, కట్టా దామోదర్‌రెడ్డి, సోములు, నాగరాజు, రామకృష్ణ, సందీప్, సర్వయ్య పాల్గొన్నారు.
- మునుగోడు : మండల కేంద్రంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండ పురశోత్తంరెడ్డి, నాయకులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, ఈద శరత్‌బాబు, రావిరాల రస్వామి, ఎడవల్లి సురేశ్, వనం సురేశ్, పాలకూరి ఆశోక్, పెరమాళ్ల ప్రణయ్‌కుమార్, నరిసింహ, దుబ్బ రవి, పాలకూరి రాము, దొమ్మాటి శ్రీను, సంపంగి నరిసింహ, గాలి బాబు నాయకులు పాల్గొన్నారు.
- నకిరేకల్ : మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, పట్టణాధ్యక్షుడు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, కౌన్సలర్లు కందాల భిక్షంరెడ్డి, పల్లె విజయ్, చౌగోని సైదులు, చౌగొని లక్ష్మణ్, గర్షకోటి సైదులు, గ్రంథాలయ చైర్మన్ కొండ వినయ్, నాయకులు మురారిశెట్టి కృష్ణమూర్తి, కొండ జానయ్య, దైద పరమేషం, వెంకన్న, మల్లయ్య పాల్గొన్నారు.
- కట్టంగూర్ : మండల కేంద్రంలో పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పోగుల నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, ఎంపీటీలఫోరం మండలాధ్యక్షుడు పాలడుగు హరికృష్ణ, నాయకులు అంతటి శ్రీను, పెద్ది బాల నర్సయ్య, మేకల రమేశ్, ఊట్కూరి శంకర్, బొల్లెద్దు యాదయ్య, నోముల వెంకటేశ్వర్లు, పులిగిల్ల వెంకన్న, మేకల శివ, కన్నయ్య, నరేశ్, రామకృష్ణ, నగేశ్, అంజయ్య పాల్గొన్నారు.
- శాలిగౌరారం : మండలంలోని చిత్తలూరు గ్రామంలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్, నాయకులు కట్టా వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, గుండా శ్రీనివాస్, తాళ్లూరి మురళి పాల్గొన్నారు.
- త్రిపురారం : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. ర్యాలీ నిర్వహించారు. స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, బాబుసాయిపేట సర్పంచ్ కలగాని శ్రవణ్, పీఏసీఎస్ డైరెక్టర్ నాగేందర్, నాయకులు జంగిలి శ్రీనివాస్‌యాదవ్, నగిరి శ్రీనివాస్, నూనె చెన్నాలు, మట్టయ్య పాల్గొన్నారు.


మునుగోడు : మండల కేంద్రంలో సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు


నకిరేకల్ : మెయిన్ సెంటర్‌లో సంబురాలు జరుపుకొంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో సమ్మేళనం నిర్వహించారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవినాయక్, ఉపాధ్యాయులు గడ్డం వెంకట్‌రెడ్డి, ఎల్.వెంకన్న, పూర్వ విద్యార్థులు మోహన్, ఇరిగి శ్రీను, కోల సైదులు, నెల్లికంటి సత్యనారాయణ, సింగం శ్రీనివాస్, అంబటి నాగరాజు, కందుకూరి శైలజ, ఆర్.సంధ్య, మహబూబ్‌పాషా పాల్గొన్నారు.

నందికొండ : పెద్దవూరలో హైస్కూల్‌లో 1979లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం నందికొండ హిల్‌కాలనీలోని విజయవిహార్‌లో కలుసుకున్నారు. పాఠశాల నాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులు జవ్వాజీ వెంకటేశ్వర్లు, రంగయ్యను సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుంటక వెంకట్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు చంద్రశేఖర్‌శర్మ, నరేందర్‌రెడ్డి, ఇరుమాది లచ్చిరెడ్డి, నర్సిరెడ్డి, అయ్యపురెడ్డి, అక్కిరెడ్డి, గౌరి వెంకటేశ్వర్లు, లక్ష్మి, ప్రభావతి పాల్గొన్నారు.


నందికొండ : విజయవిహార్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం


త్రిపురారం : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

# గొల్లపల్లిలో కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

మాల్, అక్టోబర్ 15 : చింతపల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామంలో కొత్తగా నిర్మించిన ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం హోమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ కంకణాల ప్రవీణా వెంకట్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించారు. కార్యక్రమంలో ఏడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ నక్కనమోని ప్రేమలతాపరమేశ్‌యాదవ్, చింతకుంట్ల విజయ్, పూల యాదయ్య, దెంది వెంకట్‌రెడ్డి, శ్రీను, అనంతుల మల్లేశ్, భక్తులు పాల్గొన్నారు.


హోమంలో పాల్గొన్న కంకణాల ప్రవీణావెంకట్‌రెడ్డి, భక్తులు

## రూ.4.20 లక్షలు స్వాధీనం

నందికొండ, అక్టోబర్ 15 : హిల్‌కాలనీ చెక్ పోస్ట్ వద్ద శనివారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసుల నిర్వహించిన తనిఖీల్లో సరైన పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.4,28,600 నగదును స్వాధీనం చేసుకున్నారు. సపావత్ బాలు ఎలాంటి పత్రాలు లేకుండా నగదు తరలిస్తుండగా సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఆధారాలు లేకుండా రూ.50 వేలకు మించి తరలించవద్దని సూచించారు.